విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమాభివృద్ధికి నేరుగా వారి చెంతకే నవరత్న పథకాలను చేరుస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఆదివారం ఆయన గూడూరు మండలం, ఐదుగుళ్ళపల్లి సచివాలయం పరిధిలోని రామన్నపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా గ్రామస్థులకు అందిస్తున్న లబ్ధి వివరాల కరపత్రాలను అందించి వివరించారు. మంత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూనే రూ.2.12 కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రామన్నపేటలో రూ.21.80 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.42.80 లక్షలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ భవనంతో పాటు ప్రహరీ గోడ, రూ.82.05 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు, రూ.25.50 లక్షలతో ఆర్డబ్ల్యూఎస్ పైపులైన్, చెరువుకు ర్యాంపు నిర్మాణం, దాతల సహకారంతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్‌లను ప్రారంభోత్సవం చేయగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న మార్కెట్ యార్డు గోడౌన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. అమ్మఒడి పథకం నుంచి పింఛన్ల వరకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే చేరుస్తున్నారని మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఇస్తున్న పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయో లేదోనని ప్రజా ప్రతినిధులు వాకబు చేసేలా గడపగడపకు మన ప్రభుత్వం అనే గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి మంచి నీటి కొళాయి కనెక్షన్ ఇవ్వడంతో పాటు రూ.75 లక్షల నిధులతో రామన్నపేట గ్రామానికి వచ్చే ప్రధాన రహదారిని పునరుద్ధిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తొలుత గ్రామానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిపి సంగా మధుసూదన రావు, గూడూరు జెడ్పిటీసి వేముల సురేష్ వెంకట రంగబాబు, సర్పంచి మురాల కవిత, గూడూరు మండల వైసీపీ అధ్యక్షులు తలుపుల కృష్ణారావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఆర్బీకే చైర్మన్ లుక్కా ఏలేషు, పిఎసిఎస్ చైర్మన్ మురాల వెంకటప్పయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రెపర్తి రవికుమార్, పెడన ఇంచార్జ్, గూడూరు మండల ఎంపీడీవో డి. సుబ్బారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా
కానిస్టేబుల్ ప్రిలిమ్స్

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్(ఏపీఎస్ఎల్ పిఆర్‌బి) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు జిల్లా అంతా పటిష్ఠ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసాయి. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్, విజయవాడ నగర సీపీ కలిసి పెనమలూరు పరిధిలో పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా నిస్పక్షపాతంగా పరీక్షలు నిర్వహించారు. పరీక్షా అభ్యర్థులకు ముందుగానే

పాటించాల్సిన నిబంధనలు పరీక్షా కేంద్రాల వద్ద హాజరు కావాల్సిన విధివిధానాల గురించి ముందుగానే సూచనలు చేస్తూ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 359 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసి, మహిళా అభ్యర్థుల కొరకు ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని కేటాయించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో నిరంతర పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్ష ముగిసేలా చేశారు. పెనమలూరు పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ మనీష్ కుమార్ సిన్హ ఐపీఎస్ విజయవాడ నగర కమిషనర్ కాంతిరానా టాటా ఐపీఎస్‌తో కలిసి జిల్లా ఎస్పీ తనిఖీలు చేశారు. బందోబస్తు ఏర్పాట్లు అభ్యర్థులను తనిఖీ చేసే విధానం, ఎంతమంది అభ్యర్థులు పరీక్షకు హాజరైంది. మొత్తం వివరాలను పరీక్షా కన్వీనర్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 27 పరీక్ష కేంద్రాలలో 18,062 మంది పరీక్ష రాయాల్సి ఉండగా అందులో 15,817 మంది హాజరు కాగా, 2245 మంది గైర్హాజరయ్యారన్నారు. 30 మంది అభ్యర్థులు 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రాలకు పరీక్షకు హాజరుకాగా వారిని తిరిగి పంపారని తెలిపారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక వీకేఆర్&వీఎన్‌బి ఇంజినీరింగ్ కళాశాలలో కానిస్టేబుల్ రాత పరీక్షలు ఆదివారం ప్రశాంత వాతవరణంలో జరిగాయి. ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రానికి చేరుకుంటున్న అభ్యర్థులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతిచారు.కానిస్టేబుల్ రాత పరీక్షలకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమతి ఇవ్వలేదు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : ఎస్ఐ రాజేంద్రబాబు

విశాలాంధ్ర-కోడూరు : స్థానిక ప్రధాన సెంటర్‌లో ఆదివారం కోడూరు ఎస్.ఐ.రాజేంద్రబాబు ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను నివారించండి. అంటూ రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదలపై అవహన సదస్సును నిర్వహించారు.

నేడు డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సోమవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి డిపోలో డిపో మేనేజర్ కె హనుమంతురావు డైయల్ యువర్ డి.ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు 9959225466 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని డి.ఎం. కోరారు.

వాహనదారులు
నిబంధనలు పాటించాలి

డీటీసీ సీతాపతి

విశాలాంధ్ర-గుడివాడ : రోడ్డు ప్రమాదాలతో ఏ ఒక్కరు కూడా నష్టపోకూడదనే సంకల్పంతోనే రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్నట్లు, వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని రవాణశాఖ జిల్లా సీతాపతిరావు, గుడివాడ డీఎస్పీ సత్యానందంలు అన్నారు. ఆదివారం 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రవాణా, పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన బైక్ ర్యాలీలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. డీఎస్పీ సత్యానందం, తాసిల్దార్ ఆంజనేయులు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిటిఓ సీతాపతిరావు మాట్లాడుతూ ప్రమాదాల బారినపడి ఒక్కరు కూడా నష్టపోకూడదని సంకల్పంతో స్వచ్ పక్వాడ నినాదంతో ఈ ఏడాది రోడ్డు భద్రత వారోత్సవాలు పండగల జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తలకు గాయాలు కావడంతోనే అనేకమంది మరణిస్తున్నారన్నారు. హెల్మెట్లు ధరించి వాహనం నడుపుతూ ప్రమాదాలు జరిగిన సమయంలో నష్టశాతం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఈ వారోత్సవాల బైక్ ర్యాలీలో ఆర్‌టిఓ విజయసారథి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిమ్మగడ్డ శ్రీనివాస్, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాదరావు, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

లూయిస్ డాగ్‌రే ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, కెనాన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మచిలీపట్నం వి.వి.ఎస్ గ్రాండ్ లో ఆదివారం ఎనిమిది గంటల ఫోటోగ్రాఫ్ వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ఈ వర్క్ షాప్ ను రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల రాష్ట్ర సంఘం లీగల్ అడ్వైజర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ విగ్రహాన్ని జిల్లా పరిషత్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఘనత మచిలీపట్నం ఫోటోగ్రాఫర్స్‌కి దక్కిందని అన్నారు. మారుతున్న టెక్నాలజీని నేటి యువ ఫోటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఫోటోగ్రాఫర్లు వృత్తి చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరితో అనుసంధానమైన వృత్తి ఫోటోగ్రఫీ అని బాలాజీ అన్నారు. విశాఖపట్నం చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ భూపాల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఫోటోగ్రఫీ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర సంఘ కోశాధికారి చిలంకుర్తి శేషు అన్నారు. ఈ సందర్భంగా కెనాన్ కెమెరా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి వరుణ్ మాట్లాడుతూ తమ కంపెనీ ద్వారా అత్యధిక ప్రొడక్ట్స్ ను మార్కెటింగ్ చేయడం జరుగుతుందని, ఫోటోగ్రాఫర్స్ కు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా సెమినార్స్ ఏర్పాటు చేసి టెక్నాలజీని తెలియజేస్తున్నట్టుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, తూర్పు పశ్చిమగోదావరి జిల్లా సంఘం చైర్మన్ రాము, పశ్చిమగోదావరి జిల్లా సంఘ చైర్మన్ శ్యామ్ బాబు, ఏలూరు జిల్లా చైర్మన్ భాష, మచిలీపట్నం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పూర్వ వర్కింగ్ అధ్యక్షులు శ్రీరామ్, బాబి, సుధా స్టూడియో సుధీర్, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం పెడన అవనిగడ్డ పామర్రు గుడివాడ కు చెందిన పలు ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు.

సేవకు నిర్వచనం కఠారి : నుగలాపు

విశాలాంధ్ర-గుడివాడ : సేవాకు మరో పేరు, కార్మికులకు వెన్ను దన్నుగా నిలచిన వ్యక్తి మైలవరం వైసీపి నాయకులు కఠారి ఉమామహేశ్వరరావు అని అలాంటి వ్యక్తిని సత్కరించుకోవడం గొప్ప విషయమాని మున్సిపల్ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక అటోనగర్‌లోని శ్రీ శ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్‌లో నుగలాపు జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు అధ్వర్యంలో కఠారి ఉమామహేశ్వరరావును దుశ్శాలువతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో రవాణ కార్యలయం బ్రేక్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు. నుగలాపు జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి నుగలాపు వెంకటసురేష్‌బాబు, నుగలాపు శ్రీనివాసరావు, మైలవరం వైసీపీ నాయకులు అప్పసాని సందీప్, సతీష్, రామినేని వెంకటేశ్వరరావు, కొండా, స్వామి, ,దిలీప్, ఆజాద్ బ్రదర్స్, రాము, గణేష్, నుగాలాపు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ తోడుగా మేమున్నాం సేవా సంస్థ

విశాలాంధ్ర-పెడన : తమ సంస్థ నిరుపేదలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని మేమున్నాం సేవా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. పెడన పట్టణం బ్రహ్మపురం 22వ వార్డుకు చెందిన పేద చేనేత కార్మికురాలు మువ్వల శ్యామలాంబ మృతిచెందగా అంత్యక్రియలకు రూ.3 వేలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సేవాసంస్థ సభ్యులు వీణం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడు సంవత్సరములుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందుకే ఆపదలో ఉన్న వారిని ఆదుకునే తమ సేవా సంస్థకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మేడక కిషోర్, స్థానికులు కట్టా.ఉమామహేశ్వరరావు, మువ్వల భోగేశ్వరరావు, బంధువులు తదితరులు పాల్గొన్నారు

గిడుగు వెంకట రాంమూర్తికి ఘన నివాళులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆధునిక తెలుగు భాష నిర్మాతలలో ముఖ్యుడు ఆంధ్ర దేశంలో వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రాంమూర్తి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం గాంధీక్షేత్రం లో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టీబాబు ఆధ్వర్యంలో గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, గుంటూరు వినయ్, బర్మాశీను, పులిగడ్డ నాంచారర్య, మెగావత్తు గోపి, యలవర్తి చిన్న, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, బండె రాఘవ, ఖలీల్ లతో పాటు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

మనుషుల్లో రుషి 'అక్కినేని'

ఘనంగా అక్కినేని 9వ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ : మనుషుల్లో రుషి 'అక్కినేని నాగేశ్వరరావు అని ఆలిండియా అక్కినేని నాగార్జున యువసేన అధ్యక్షులు సర్దార్ ఎస్.సర్వేశ్వరరావు అన్నారు. తెలుగు చలనచిత్ర కదానాయకుడు, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 9వ వర్ధంతిని పురస్కరించుకుని విజయవాడలోని గాంధీనగర్ కామాక్షి కార్యాలయం సెంటర్ నందు ఆలిండియా అక్కినేని నాగార్జున యువసేన అధ్యక్షులు సర్దార్ ఎస్.సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కినేని సినీ ప్రస్తావనంలో నాదు ధర్మపత్నీ నుండి నేటి మనం సినిమా వరకు నటించి తన నటనతో జననిరాజనాలు అందుకున్న ఏకైక హీరో అక్కినేని మాత్రమేనన్నారు. ఏఎన్ఆర్ లీవ్స్ అన్ అంటు నివాళులు అర్పించారు. చిన్నారులకు, వృద్ధులకు పళ్ళు,బ్రెడ్లు పంచిపెట్టారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు రాజు, బద్రి,టి.శేఖర్, బి. క్రిష్ణ, కె.ప్రభాకర్, యస్. సత్యం, బాషా, చిన్ని, అమర్, గణేష్, సన్నీ, భాస్కర్, రమ్మి రెడ్డి, ప్రదీప్, హనుమంతరావు, ఈడీ రాజు, రామిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడదాం

విశాలాంధ్ర-పమిడిముక్కల: వైసిపి ప్రభుత్వం చేసే వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు వెళ్తుంటే అక్రమ జీవోలు జారీ చేసి అడ్డుకుంటున్నారని ఈ

తప్పిదాలను ప్రజలే ఎండగట్టాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. ఆదివారం మంటాడలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మీర్జా మజాద్ రజా సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు కుమ్మరి రామారావు పండలనేని రమణ మద్రివాడ సర్పంచ్ ఫ్రాన్సిస్ అబ్బాస్ అలీ వై.రాజేంద్ర ప్రసాద్ ఎం శ్రీనివాసరావు జి శ్రీనివాసరావు పిబాజీ స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా కేశినేని నాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 34 డివిజన్ అధ్యక్షురాలు షేక్ తస్లీమా భాను ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర నాయకులు ఎంఎస్ బేగ్ పాల్గొని 300 మందికి అన్నదానం చేశారు. సుకాశి కిరణ్, డివిజన్ నాయకులు అలాగా శ్రీనివాసరావు, ఏకుల రత్న, వీరబాబు, పోలమ్మ, దినా, తదితరులు పాల్గొన్నారు.

బందారు, దాసరి, నెల్సన్‌లకు అక్కినేని స్మారక పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మహానటి సావిత్రి కళా పీఠం ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు స్వీకర్త, పద్మ విభూషణ్,డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 9వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కౌతాపూర్ణానంద సత్రం హాలులో మహానటి సావిత్రి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు విజయవాడ నగర సాంస్కృతిక ఆడపడుచుగా ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి వేదికపై ఆసీనులైన అతిథులచే విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బండారు నరసింహారావు, దాసరి కళాపీఠం వ్యవస్థాపకులు దాసరి వేంకటరమణ, గాయకుడు నెల్సన్‌లకు ఆహుతుల హర్షధ్వానాలమధ్య అక్కినేని స్మారక పురస్కారాలు ప్రదానం చేశారు. అతిథులుగా కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి, నిడుమోలు రమా సత్యనారాయణ, ప్రసూన రామన్, వి.రమాశంకరరావు తదితరులు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో ధ్రువ తారలా నిలిచి అఖండ కీర్తి నార్జించి తెలుగు సినీ రంగాన్ని సుసంపన్నం చేసిన వారిలో అక్కినేని నాగేశ్వరరావు ముఖ్యులని,ఆయన పేరిట పురస్కారాలు కళా పీఠం సముచితమైన వ్యక్తులకు ప్రదానం చేయటం హర్షణీయమని అన్నారు. పురస్కార స్వీకర్తలను అభినందించారు.

భారతరత్నకు అక్కినేని పేరు సూచించాలి

రాష్ట్ర ప్రభుత్వ సూచనతో కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు స్వీకర్త అక్కినేని నాగేశ్వరరావుకు భారతరత్న ప్రకటించాలని అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు చీదెళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను అభ్యర్థించారు. అక్కినేని నాగేశ్వరరావు శత జయంత్యుత్సవముల సందర్భంగా దేశవ్యాప్తంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి జాతీయ స్థాయిలో ఆదివారం ఉదయం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశానికి దేశంలోని నలుమూలల నుంచి అక్కినేని అభిమానులు, అభిమాన సంఘాల ప్రతినిధులు విచ్చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 20 నుంచి 24 వ సంవత్సరం సెప్టెంబర్ 20వ తేదీ వరకు ప్రతినెల అక్కినేని పేరిట రెండు కార్యక్రమములు చొప్పున నిర్వహించ తలపెట్టినట్లు అదేవిధంగా వివిధ రంగాలలో ప్రముఖులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చింతకాయల చిట్టిబాబు, చలపతిరావు, కుటుంబరావు, మల్లికార్జునరావు, కె వి ఎస్ సత్యనారాయణ, ఓం నమశ్శివాయ, ఆదినారాయణ, సూరిబాబు, మణిబాబు, విజయరాజు, పొన్నాడ మోహనరావు, పురాణం వెంకటరావు తదితరులు పాల్గొని శతజయంతి ఉత్సవములు, కాంస్య విగ్రహాలు ప్రతిష్ట ఏర్పాట్లపై ప్రసంగించారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నారా లోకేష్ పాదయాత్రకు సిద్ధం అవుతుంటే వై.సి.పి నేతలకు వణుకు మొదలవుతుందని మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుండి నిర్వహించతలపెట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం వంతెన సెంటర్‌లోని ప్రసనాంజనేయస్వామి వారి ఆలయంలో ఆ పార్టీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో పాదయాత్ర చేపట్టిన ప్రతి ఒక్కరికి ఆ సమయంలో ఉన్న ప్రతి ప్రభుత్వం సహకరిస్తూ వచ్చిందన్నారు. లోకేష్ పాదయాత్రకు ఆటంకాలు లేకుండా ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏ విధమైన దృష్టశక్తులు పడకుండా వై.సి.పి ప్రభుత్వం భద్రత కలిగించాలని కోరారు. లోకేష్ 400 రోజులు 4 వేల కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రలో ప్రతి రోజూ నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుని పేద ప్రజలకు న్యాయం చేయాలని అందుకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని పూజ చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, గుంటూరు వినయ్, బర్మాశీను, పులిగడ్డ నాంచారర్య, మెగావత్తు గోపి, తదితరులు పాల్గొన్నారు.

కేశినేని నాని జీవితం ప్రజా జీవితానికి అంకితం

టీడీపీ మండల అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-ఎ. కొండూరు : విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు ఏ కొండూరు మండల పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అయినా గద్దె కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఏ కొండూరులో ఆదివారం ఎంపీ కేసినేని నాని జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన ఏ కొండూరులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం నుండి వరుసగా రెండుసార్లు ఎంపీ కేశినేని నాని తన వ్యాపారాలను సైతం పక్కనపెట్టి ప్రజాసేవకే అంకితమయ్యారన్నారు. రాజకీయనాయకులు ఎవరైనా కేశినేని నానిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమానికి పాటుపడాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధి అనే పదానికి అర్థం లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎక్కడా కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదని అన్నారు ఎంపీ కేసినేని నాని టాటా ట్రస్టు ద్వారా లక్షలాదిమంది ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారని ఆయన ప్రజల మదిలో గూడు కట్టుకున్నారని అన్నారు రాజకీయ నాయకులను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని అలాంటి వారికి ఓటమి అనేది ఉండదని ఆయన అన్నారు తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ పాలనలో ఏ అభివృద్ధి జరిగిందో వైసీపీ నా వైసీపీ నాయకులు చెప్పాలని అన్నారు గంపలగూడెం వద్ద కట్టేలేరు వంతెనను మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ వంతెన నిర్మాణ పనులు చేపట్టలేదని దీనినిబట్టి అభివృద్ధి ఎవరికి సాధ్యమో ప్రజలకు అర్థమవుతుది అని ఆయన అన్నారు వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా పేద ప్రజలకు ఒకపక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాంతాల మధ్య కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు వైసీపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అవుతారని ఆయన అన్నారు వైసిపి నాయకులు 175 స్థానాల్లో గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని వారివి పగటి కలలేనని ఆయన అన్నారు అక్రమ మట్టి తవ్వకాలు అక్రమ మద్యం వ్యాపారాలు వైసీపీ నాయకులకు ఆదాయ వనరులుగా మారాయని పేదలు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక కొనడం భారంగా మారిందని ఆయన ఆరోపించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : విజయవాడ: మానవ మెదడు ఎంతో అద్భుతమైన అవయవమని, అందులో వచ్చే మార్పుల అధ్యయనానికి ఎన్నో పరిశీలనలు జరుగుతున్నాయని ఏబీసీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ సీనియర్ కన్సల్టెంట్ రేడియాలజిస్ట్ డా. టి. రాజేశ్వర రావు అన్నారు. మెదడుకు సంబంధించిన అతి సూక్ష్మ ప్రాంతాలను చిత్రీకరించేందుకు ప్రపంచవ్యాప్తంగా రూపొందించిన అధునాతన యంత్రాలను విజయవాడలో అందుబాటులోకి తెచ్చామన్నారు. విజయవాడ సూర్యారావుపేట దోర్నకల్ రోడ్డులో ఏబీసీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ ఏర్పాటు చేసిన నూతన బ్రాంచిని ఆదివారం ఆయన నగరంలోని ప్రముఖ వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ స్కానింగ్ అనేది మాగ్నెటిక్ రిజొనెన్స్ ఇమేజింగ్ సాంకేతికతతో పని చేస్తుందని తెలిపారు. మాగ్నెటిక్ పవర్ ఆధారితంగా శరీర అవయవాల్లోని అత్యంత సూక్ష్మ సిగ్నల్స్‌ను చిత్రీకరించే అధునాతన యంత్రాలు ఏబీసీలో అందుబాటులో ఉన్నాయని రాజేశ్వరరావు వివరించారు. మెదడు పూర్తి అనాటమీ, బ్లడ్ సర్క్యులేషన్, ట్యూమర్, ఇన్ఫెక్షన్, ఫంక్షనింగ్ తదితరాలను చిత్రీకరించే అడ్వాన్స్‌డ్ సదుపాయాలతో కూడిన ఎంఆర్ఐ ద్వారా పూర్తి రిపోర్ట్ తీయగలమని తెలిపారు. డా. రాజేశ్వరరావు ఏబీసీ ఇమేజింగ్ డయాగ్నస్టిక్స్ అడ్వాన్స్‌డ్ మాలిక్యులర్ ల్యాబ్ విశేషాలు తెలిపారు. మెదడులోని సూక్ష్మనాళాలను ఎంఆర్ యాంజియోగ్రఫీలో 4డీ ట్రాన్స్ ద్వారా రియల్ టైమ్ చిత్రీకరణ త్రీడీ ఎంఆర్సీపీ హై రిజల్యూషన్ బిలియరీ సిస్టం త్రీడీ ఎంఆర్యూ, యూరోగ్రఫిక్ ఇమేజింగ్ ఫంక్షనల్ ఎంఆర్ఐ/ ఏఎస్ఎల్ పెర్ఫ్యూజన్/ ట్రాక్టోగ్రఫీ ఎక్స్ రే అవసరం లేకుండా ఎంఆర్ మామోగ్రఫీ ఫెటల్ ఎంఆర్ఐ, ఎంఆర్ఐ జాయింట్స్, ఎంఆర్ఐ బ్రెయిన్, స్పైన్, నెక్ యాంజియో, పెరిఫరల్ యాంజియో తదితర అన్ని రకాల పరీక్షలనూ అధునాతన పరికరాలతో, అత్యంత నాణ్యతతో కూడిన చిత్రాల ద్వారా నివేదికలు ఇస్తుందని డా. టి.రాజేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో ఏబీసీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి. గౌతమి చౌదరి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కార్తీక్ తుమ్మల, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సి. సత్య, కన్సల్టెంట్ రేడియాలజిస్టులు డాక్టర్ కౌశిక్ తుమ్మల, డాక్టర్ జి. మమత, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఉక్కు' దీక్షలు జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షించటానికి సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర సమితులు ఈ నెల 23, 24, 25వ తేదీలలో రెవెన్యూ డివిజన్‌లు, జిల్లా కలెక్టరేట్ ఆఫీసుల వద్ద దీక్షలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం నుంచి రెవెన్యూ డివిజన్‌లో నిర్వహించే దీక్షలను జయప్రదం చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు ఆదివారం కోరారు. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అనేనినాదంతో తెలుగు ప్రజలు ఒక్కత్రాటిపై నిలబడి వీరోచితమైన ఉద్యమాన్ని నిర్వహించే క్రమంలో 32 మంది ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కు పరిశ్రమని తెలిపారు. అలాంటి పరిశ్రమను ప్రైవేట్‌పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని, సొంత గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అందుకోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో 23వ తేదిన తిరువూరులోనూ, 24వ తేదిన నందిగామలోనూ, 25వ తేదిన విజయవాడ కలెక్టరేట్ కార్యాలయాల వద్ద జరిగే దీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'తెగుళ్ళ' పేరిట దోపిడీ!

రైతులను ఎర్రనల్లి తామర పురుగు, ఆకుముడత, కొమ్మకుళ్ళు పుచ్చు వంటి తెగుళ్ల పేరుతో అక్రమ వ్యాపారులను దోపిడీ చేస్తున్నారు. అంతుచిక్కని రోగాలతో చేతికొచ్చే పంట నాశనం అవుతుండడంతో రైతులు నివారణకు ఎంత ఖర్చుకైనా వెనుకాడడంలేదు.. దీన్ని అదునుగా చేసుకున్న వ్యాపాస్తులు నకిలీ మందులు అంటగట్టి రైతులను నట్టేట ముంచుతున్నారు. చదువురాని అమాయక రైతులను మోసం చేస్తూ... ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు మందులు అంటగడుతున్నారు.

- ఎరువుల కొట్లు యజమానులకు వరంగా ఎర్రనల్లి, నల్లనల్లి తామర పురుగు!
- బ్లాక్ చేసి అధిక రేట్లకు విక్రయాలు
- భారీగా నష్టపోతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-ఎ. కొండూరు : రెండేళ్లుగా రైతుల పాలిట శాపంగా మారి వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న ఎర్రనల్లి తామర పురుగు, ఆకుముడత కొమ్మ కుళ్ళు పుచ్చు వంటి తెగుళ్లు ఎరువులు పురుగుమం దులు అమ్మకాలు చేస్తున్న ఎరువులు దుకాణాల యజమానులకు వరంగా మారింది. నివారణలేని నల్లనల్లి తామర పురుగు తెగుళ్ళకు ఈ మందులు కొడితే నివారణ అవుతుందని అమాయక రైతులను నమ్మించి వారి చేత అనేక రకాల క్రిమిసంహారక మందులను రైతులకు అంటగడుతూ కొందరు ఎరువుల దుకాణాల యజమానులు జేబులు నింపుకుంటున్నారు.

మందుగా బ్లాక్‌చేసి అధిక వసూళ్లు

రైతులకు కావాల్సిన పురుగుమందులను బ్లాక్‌చేసి ఈ మందులు సరఫరా కావడంలేదని మీకు కావాలంటే బ్లాక్ మార్కెట్లో కొని తీసుకువస్తామని అందుకు మీకు ఇష్టమైతే చెప్పండి అని రైతులను నమ్మిస్తూ.. రైతులు ధరతో సంబంధం లేదని, మాకు పలానా రకం మందు కావాలని చెబుతూ ఉండడంతో రైతులు అవసరాలను ఆసరా చేసుకుంటున్న ఎరువులు కోట్ల యజమానులు కొందరు రైతులకు అవసరం ఉన్న మందులను బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. మిర్చి రైతులు తెగుళ్ల నివారణకు ప్రస్తుతం ఒక ప్రముఖ కంపెనీకి చెందిన క్రిమిసంహారక మందును మిర్చి, పత్తి మామిడి తదితర పంటలపై పిచికారి చేస్తున్నారు. రైతుల అవసరాన్ని గుర్తించిన కొందరు ఎరువులు దుకాణ యజమానులు ఎమ్మార్పీ ధరలకంటే ఒక్కొక్క బాటిల్‌పై 500 నుండి 600 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఏ కొండూరు మండలంలో 4,500 ఎకరాల్లో మిర్చి 7,800 ఎకరాల్లో పత్తి, 6 వేల ఎకరాల్లో మామిడి, సుమారు 3 వేల ఎకరాలలో వరి, వెయ్యి నుండి 1500 ఎకరాలలో కూరగాయల పంటలు సాగుచేస్తున్నారు.

నిరాక్షరాస్యులను మోసం చేస్తున్నారు

సాగు చేస్తున్న రైతులలో సగానికి పైగా కౌలు రైతులే.. వీరిలో కూడా నూటికి 90 శాతం మంది గిరిజన రైతులు నిరక్షరాశులే వీరికి తెలిసిందల్లా ఒక్కటే ఎరువులు కోట్ల దుకాణాల వద్దకు వెళ్లి తమ పంటలపై వచ్చిన తెగుళ్ళకు మందులు కావాలని అడగటం వరకే... ఎరువుల కోట్ల యజమానులు ఎంత అడిగిత అంత ధర చెల్లించి ఇచ్చిన మందులను తీసుకెళ్లి పంటలపై పిచికారి చేయడమే.. ఆ మందులు పనిచేయకపోతే మరళా వచ్చి వారిని మందులు అడగడం వారు ఇచ్చిన మందులను పిచికారి చేస్తుంటారు ఈ ప్రాంతంలోని రైతుల దుస్థితి.

వ్యాపారులకు వరంగా...

మండలంలోని కొన్ని గ్రామాలలో ఎరువుల కోట్ల యజమానుల పరిస్థితి మూడు పువ్వులు ఆరుకాయల్లా ఉందని చెప్పవచ్చు ఎరువుల కోట్ల యజమానుల స్వార్థం వల్ల రైతులు సర్వం కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం నిషేధించిన గడ్డిమందైన గ్లైసిల్ నిషేధిత గ్లైసిల్ పత్తి విత్తనాలు సైతం ఈ మండలం లో యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. అంటే ఇక్కడ బ్లాక్ మార్కెట్‌లో మందులు విత్తనాలు ఎంత యథేచ్ఛగా జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. క్రిమిసంహారక మందులులో కాక ఎరువుల అమ్మకాలలో కూడా ఒక్కొక్క కొట్టులో ఒక్కొక్క రేటు అమ్ముతూ రైతులను కొందరు వ్యాపారస్తులు నిలువుదోపిడీ చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

రైతులు తాము సాగుచేసిన పంటలపై తెగుళ్ల నివారణకు ఏ మందులు పిచికారి చేయాలో సంబంధిత శాఖ హార్టికల్చర్ అధికారులు కనీసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడ మేనని చెప్పవచ్చు. మండలంలో ఇన్ని ఘోరాలు జరుగుతున్న వ్యవసాయ హార్టికల్చర్ శాఖకు చెందిన అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదని వీరి మౌనం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో వ్యవసాయ ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులు తెలుసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇళ్లు కేటాయించకపోతే ఉద్యమమే

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : పేదలకు ఇళ్లు కేటాయించకపోతే ఉద్యమమే అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని, జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రూ.1.80 లక్షలు కాకుండా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరి 17 నుండి 30 వరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లబ్దిదారుల సంతకాలు సేకరణ నిర్వహిస్తున్నారు. సీపీఐ 43వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఊర్మిళనగర్‌లో సంతకాలు సేకరణ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం జగన్ నవరత్నాలలో భాగంగా అందరికీ ఇళ్లు అనే వాగ్దనం ఏమైందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం కట్టించిన ఇళ్లు జగన్ ఇవ్వకపోవటం అంటే, దేవుడు వరం ఇచ్చినా.. పూజారి ఇవ్వనట్లుగా ఉందన్నారు. జగనన్న ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, పత్రాలు ఇవ్వటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, డివిజన్ నాయకులు సీహెచ్. బాలయ్య, ఉస్మాన్, సైకం నారాయణరెడ్డి, శ్రీరాములు, ఏడుకొండలు,అంజూరీ సూరిబాబు, దెవరాజ్, బాలాభిషేక్, పవన్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో ..

సీపీఐ 50వ డివిజన్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారుల సంతకాల సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, మురిగేశన్ రాము, బోరా రామకృష్ణ, పిట్టా అప్పారావు, సమ్మిటి విష్ణు, నడకుడిటి సూర్యనారాయణ, సయ్యద్ అకీమ్, తిరుమలశెట్టి త్రినాధ్, చెక్క శ్రీను, కొరంకి చిన్నారావు, ఇప్పిలి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ళను వెంటనే లబ్దిదారులకు స్వాధీనపరచాలి :

విశాలాంధ్ర-విజయవాడ : టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు స్వాధీనపర్చటం, జగనన్న ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలనే అంశంపై సీపీఐ 58వ డివిజన్ కమిటీ సమావేశం కామ్రేడ్ టి. బ్రహ్మాజీ అధ్యక్షతన సింగ్‌నగర్‌లోని హెూచిమన్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి నగర కార్యదర్శి కామ్రేడ్ జి కోటేశ్వరరావు , డివిజన్ ఇంచార్జ్ కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కె వి భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలు గడుస్తున్న టిడ్కో లబ్ధిదారులకు ఇల్లు స్వాధీన పరచకుండా జాప్యం చేస్తున్నారని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జగనన్న ఇళ్ళకి ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 రూపాయలు పునాదులకే చాలదని వాళ్ళకిరూ. 5 లక్షల కేటాయించాలని అన్నారు. ఈనెల 30వ తేదీ వరకు డివిజన్‌లో పర్యటించి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎస్ లక్ష్మీనారాయణ, ఎం.గురునాథం సిహెచ్.గురవయ్య,బి.లోకేష్ బాబు, వి.కన్నమ్మ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ... ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన దీక్ష

విశాలాంధ్ర-తిరువూరు: కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తిరువూరు వెంకట్రామ థియేటర్ సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తూము కృష్ణయ్య తెలిపారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్‌లో ఆదివారం నిరసన దీక్షకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లబ్ది చేకూర్చే విధంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బడా పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేస్తోందని ఆరోపించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని, 32 మంది బలిదానంతో సాధించుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడం దారుణమని, కర్మాగారంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్న లక్ష పైచిలుకు కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధించడంలో ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎమ్మెల్యే పదవులను సైతం త్యాగం చేసి ఉద్యమబాట పట్టిందని, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రాలో విశాఖఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఆమోదం తెలిపేవరకు సీపీఐ కీలకపాత్ర పోషించిందని కృష్ణయ్య గుర్తు చేశారు. ఇప్పుడు కూడా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తోందని, దానిలో భాగంగానే తిరువూరు నియోజకవర్గం స్థాయిలో సోమవారం స్థానిక వెంకట్రామ థియేటర్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి తమ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, పట్టణ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, సుభాని, ఉదయ్‌మస్తాన్, ముత్తయ్య, అశోక్, వెంకటేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ ప్రిలిమనరీ పరీక్ష

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా ముసిగింది. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో 61 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 88శాతం మంది హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఎస్సై స్థాయి అధికారులను 2వేల మంది పైబడి అభ్యర్థుల పరీక్ష కేంద్రాల వద్ద ఏసీపీ అధికారిని పర్యవేక్షణ అధికారులుగా నియమించామన్నారు. అధికారులతో కలిసి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు డీ.మేరీ ప్రశాంతి, మోకా సత్తిబాబు, కే.శ్రీనివాస్, ఏడీసీపీలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కేశినేని నాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక 35వ డివిజన్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ సుఖశి కిరణ్, షేక్ తస్లీమా భాను, షేక్ హబీబ్, టీడీపీ డివిజన్ నాయకులు కొట్టేటి సరిత, అరవ పెరుమాళ్లు, పశ్చిమ నియోజకవర్గం టీం టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

38వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడులోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 38వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామ మహిళలు ఆదివారం పాల్గొన్నారు. 38వ రోజున రిలే నిరాహార దీక్షలో తురక వెంకాయమ్మ, నల్లపు పద్మ, సుంకర నిర్మల, కనపర్తి అనసూయ, కర్లపూడి శాంతకుమారి, సాలి సుకన్య,కోపల నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

శుక్లాలపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సర్వేంద్రియా నామ్ నయనం ప్రధానం అని, శుక్లాలు, నీటి కాసులు వంటి కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్&ఇండస్ట్రీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు అన్నారు. ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ప్రఖ్యాత అయాన్ సూపర్ స్పెషాలిటీ 'ఐ' హాస్పిటల్ (బీఆర్పి రోడ్, వన్‌టౌన్) నిర్వహణలో జరిగిన ఉచిత అధునాతన మెగా నేత్ర వైద్య సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ తమ చాంబర్ సభ్యులకు అన్ని రకాల సర్జరీలలో, ట్రీట్మెంట్స్, ఇన్వెస్టిగేషన్స్లో అయాన్ హాస్పిటల్ వారు విశేష రాయితీలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ బషీర్ అహ్మద్, ఎం.జె. నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గౌరవ చైర్మన్ వావిలాల రజనీకాంత శర్మ, కంటిచూపు పరీక్ష నిపుణులు ఎ. బాలాజీ, షాకీర్ తదితరులు పాల్గొని విశేష సేవలందించారు.

క్రెడాయ్ ఎపి బ్యాడ్మింటన్ విజేతలు వేదాద్రి, శ్రీనివాసరావు జంట

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లికి చెందిన ఇవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి, ఎం శ్రీనివాసరావు జంట క్రెడాయ్ ఎపి బ్యాడ్మింటన్ డబుల్స్ విజేతలుగా నిలిచాయి. విజయవాడలోవ జరిగిన క్రెడాయ్ టోర్నమెంట్‌లో సుమారు 32 జట్లు పొల్గనగా, వేదాద్రి, శ్రీనివాసరావు జోడి విజయం సాధించింది. వరుణ్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ ఎండి ప్రభు కిశోర్ విజేతలకు బహుమతులను అందజేశారు.

రీజనల్ వైస్ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జాతీయ చైర్మన్ కాసల కోనయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర చైర్మన్ పత్తిపాటి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో వల్లాపురపు వెంకటేశ్వరరావు (వెంకట బాబు) గ్రా (గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్) సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి కొత్త సభ్యుల నియామకం, ఎక్కడ అన్యాయం జరిగినా గ్రా సంస్థ ప్రతినిధులం మేము ఉన్నామని వారికి అండగా ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాడటం, ప్రతి సేవా కార్యక్రమంలో పాల్గొనడం మరెన్నో సేవలను సంస్థకు అందించిన వారికి మరొకసారి పదోన్నతి కల్పిస్తూ రీజనల్ వైస్ చైర్మన్‌గా నియమించారు. పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణకట్ట నాయిబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయనను సన్మానించారు. కొలిపాక బ్రాహ్మం, నాగేశ్వరరావు, కృష్ణ, ఉప్పు. నరసింహారావు, కొల్లిపాక వీరస్వామి, ఏలూరి శ్రీను, కొలిపాక రాము, ఏలూరి గోపి, కొలిపాక వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ఎజెండా : ఎమ్మెల్యే రక్షణ నిధి

విశాలాంధ్ర-తిరువూరు: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తూ, పేదల సంక్షేమమే ఎజెండాగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పని చేస్తుందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. మండలంలోని వావిలాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే రక్షణ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, జడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి, రాజుగూడెం పీఏసీఎస్ చైర్ పర్సన్ కొమ్మినేని కిషోర్, వైసిపి నాయకులు ఏసురత్నం, రాజవరపు కృష్ణయ్య, కంటిపూడి గోపాలరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవహారిక భాషా పితామహుడు 'గిడుగు రామమూర్తి'

విశాలాంధ్ర-తిరువూరు: వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడు, బహుభాషా కోవిదుడు గిడుగు రామమూర్తి పంతులు అని విజ్ఞాన్ హై స్కూల్ కరెస్పాండెన్స్ ఎం మధు అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో గిడుగు జయంతి కార్యక్రమం నిర్వహించారు. సిద్ధార్థ స్కూల్, గ్రేడ్ -1 శాఖా గ్రంధాలయం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమా మహేశ్వరరావు, లైబ్రేరియన్ పద్మావతి, శారదా భాను, భాషాభిమానులు పాల్గొన్నారు.

ఏపీ ప్రొహిబిషన్ అండ్‌ఎక్సైజ్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీవో హెూంలో ప్రకటించిన ఎన్నికల నిబంధనల మేరకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణాధికారిగా విశ్రాం డిప్యూటీ కమీషనర్ ఎం.ఆదిశేషులు, సహాయ ఎన్నికల అధికారిగా విశ్రాంత అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.ఎస్.వెంకటేశ్వర్లు వ్యవహరించారు. అసోసియేషన్ తరుపున మొత్తం 16 పదవులకు ఎన్నికలు జరిగాయి. ఎక్సైజ్ అండ్ ఎస్ఈబీలో పని చేస్తున్న గజిటెడ్ అధికారుల సమస్యలను చర్చించి సమన్వయంతోతో పరిష్కార మార్గాల కోసం నిష్పక్షపాతంగా పని చేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం తీర్మానం చేయటం జరిగింది.

నూతన కార్యవర్గం వివరాలు: అధ్యక్షులు- ఎస్‌వివిఎస్.బాబ్జిరావు, ప్రధాన కార్యదర్శి- సీహెచ్.లావణ్య, ఉపాధ్యక్షులు- పి.నారాయణస్వామి, బి.రామ్మోహన్‌రెడ్డి, ఎం.జయరాజు,, ఆర్గనైజింగ్ సెక్రటరీ సీహెచ్. నరేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు- ఎన్.బాలకృష్ణ, ఎ.శ్రీనివాసులు నాయుడు, బి.వెంకటేశ్వర్లు, కోశాధికారి- వై.శ్రీనివాస చౌదరి, కార్యవర్గ సభ్యులు- పి.రామచంద్రరావు, వి.రేణుక, డి.రఘుమరెడ్డి, జిల్లా.రమేష్, ఆర్.గౌరేశ్వరరావు, కె.నాగమల్లేశ్వరరెడ్డి ఉన్నారు.

ప్లాస్టిక్ నిషేధం ఆర్భాటాలు కాదు... అమలు కావాలి!

విశాలాంధ్ర-విజయవాడ : ఈ ఆదివారం వేకువ మంచు విడిపోయి, పోకుండగనే పలువురు ఆవార సభ్యులు, వారి పిల్లలు, స్విమ్మర్స్ చేరి నదిలో పెరుకుపోతున్న ప్లాస్టిక్ చెత్తకు నిరసనగా అనేక ఈత విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నదీ, బస్తీ అంతా ఒకసారి వాడి పారేసే (ఒ.కా.పా.) ప్లాస్టిక్ కుప్పలే పెరుగుతున్నాయని ప్రముఖ పర్యావరణవేత్త, అవార వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ అజయ్ కాట్రగడ్డ విచారం వెలిబుచ్చారు. ఊరూరా, వాడవాడలా, చెత్త కుప్పలు నింగి కంటుతున్నాయన్నారు. ఈ ఏడాది శిక్షణ పూర్తి చేసిన స్విమ్మర్ - వాలంటీర్లు డాక్టర్ శ్రీహర్ష, రాధిక, రాజకమల్, భార్గవి నదీ నిడివి ఈది, మహిళా శిక్షకురాలు శకుంతలాదేవి ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ప్రతి ఆదివారం 6గంటలకు నిరాటంకంగా జరిగే ఈ "నది-మది శుచీకరణ" కార్యక్రమంలో పాల్గొన్న ఆసక్తి గలవారు 9494126812 లో సంప్రదించవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా ఎన్ఎమ్ఏ 30వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : నేషనల్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ 30 సంవత్సరాలు పూర్తిచేసున్న సందర్భంగా ఆదివారం విజయవాడ, సిద్దార్ధ ఆడిటోరియం లో 30 సంవత్సరాల వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితి గా విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు ఐకృతగా వుంటూ సభ్యుల సంక్షేమం కోసం, ఆయుర్వేద వైద్యం ప్రజలందరి అందేటట్లు నేషనల్ మెడికల్ అసోసియేషన్ సభ్యులైన ఆయుర్వేద వైద్యులు కృషి చేయాలన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ సబ్యులకు ఇన్సూరెన్స్ సదుపాయం కలిగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేముల భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆయుర్వేద క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ఏర్పేడటట్లు చూడటం అసోసియేషన్ ద్వారా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా నేషనల్ మెడిసిన్ సావనీర్‌ను మేయర్ విడుదల చేసారు. తదుపరి నూతన కార్యవర్గం పరిచయ కార్యక్రమం,అనంతరం బెస్ట్ టీచర్, బెస్ట్ మెడికల్ ఆఫీసర్, బెస్ట్ ఆయుర్వేద ప్రాక్టీషనేర్, అవార్డు లు అందచేశారు. పి.జి.మరియు యు.జి విభాగాలలో అత్యుత్తమ మార్కులు వచ్చిన వారికి గోల్డ్ మెడల్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డాక్టర్ వెంకట రమణ, కృష్ణ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ చిన్నరాజు,ఇంప్పీకప్స్ ప్రెసిడెంట్ డాక్టర్.కన్నన్, డాక్టర్ చల్లా హరికుమార్, డాక్టర్.పూర్ణచందు డాక్టర్ మల్లుప్రసాద్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సాయి సుధాకర్, డాక్టర్ రాంప్రకాష్, డాక్టర్ జి.వరుణ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంలో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు

నంబూరి ప్రేమ్ (ఎండీ డాక్టర్ రావుస్ ఆయుర్వేద)

డాక్టర్ రావుస్ ఆయుర్వేదిక్‌లో 100 శాతం నాణ్యతా ప్రమాణా లతో మందులను వినియోగదారు లకు అందజేస్తున్నామన్నారు. 30 ఏళ్ళ నుంచి తాము ఈ వృత్తిలో ఉన్నామని, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆయుర్వేదిక్, శాస్త్రీ మెడిసిన్స్, హెయిర్‌కేర్ ప్రోడక్ట్సను అందిస్తున్నామన్నారు. కోవిడ్‌లో సైతం విజయవంతంగా తమ వినియోగదారులకు ఎటువంటి సైడ్స్ ఎఫెక్ట్స్ లేకుండా మందులను అందించామన్నారు.

కొత్త జనరేషన్‌కి సరికొత్త ఆయుర్వేదం

-బి.శ్రీనివాస్ (ఫిజికమ్ ఏరియా సేల్స్ మేనేజర్)

కొత్త జనరేషన్‌కి సరికొత్త ఆయుర్వేదం ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా తమ కంపెనీ ద్వారా ఎన్నో నాణ్యమైన ఉత్పాదనలను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టి అందుబాటుధరలలో అందిస్తూ వినియోదారుల మన్ననలు పొందుతున్నామన్నారు. తమ ప్రోడక్ట్స్‌లో మధుక్యూర్ జ్యూస్, గోకాఫ్, ఆర్థోఫిట్, ఫిజికామ్ వవంటి ఉత్పాదనలు నూరు శాతం ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.

ఆయుర్వేదం నేటి కాలంలో మరో సంజీవనిలా పనిచేస్తుంది

- కెవిఎస్.రామారావు (ఏపీ సేల్స్ మేనేజర్), ఏవీఎస్ ఆయుర్వేద ఎండీ రమేష్ వారియర్, జి.గంగరాజు (రీజనల్ సేల్స్ మేనేజర్).

ఆయుర్వేదం నేటి కాలంలో మరో సంజీవనిలా పనిచేస్తుంది. ఏవీఎస్ కంపెనీ ద్వారా ఆథెంటిక్ ఆయుర్వేద ఇన్ మెడ్రన్ అప్రోచ్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. తమ కంపెనీ ద్వారా ఎకానమీ ధరలలో ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. లాంబార్ పైన్స్, సర్వికల్ స్పాండిలైటిస్, జాయింట్ పైన్స్, అన్ని కషాయాలు, జెల్ క్యాపసుల్స్ అందుబాటులో ఉంటాయన్నారు.

ప్రకటన

నా క్లయింటు D.C.B. Bank Limited, Vijayawada వారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని **ది.12.02.2007** న శ్రీ గుణదల సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో **దస్తావేజు నెం.565/2007**రుగా రిజిష్టర్డు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా **పుల్ల దాలియా నిర్మలరాణి** గారు క్రయము పొంది తదాది సదరాస్తిని సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారని తెలుపుచున్నారు. కాగా షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన **ది.28.01.2002**న గొల్లపల్లి మంగతాయారు గారు వ్రాయించిన అన్-రిజిష్టర్డు వీలునామా మరియు రిజిష్టర్డు చెల్లురశీదు **దస్తావేజు నెం.64/2006, ది:10.01.2006** న పోయినవని తెలుపుచున్నారు.

కాగా **బోరుగడ్డ శశిశేఖర్** గారి భార్య **పుల్ల దాలియా నిర్మల రాణి** గారి వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయము పొందుటకు **సోన రాజు** గారి భార్య **సోన రాజేశ్వరి** గారు **ది.10.12.2022**న క్రయము ఖరారు చేసుకొనియున్నారు. సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు ఋణసదుపాయము పొందుటకు, సదరాస్తిని కొనుగోలు చేసిన దరిమిలా సదరాస్తిని బ్యాంక్ వారికి తనఖా చేయుటకు **D.C.B. Bank Limited, Vijayawada** వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తి పై ఎవరికైననూ ఏవిధమైన హక్కులుగాని, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరి ఏవిధమైన అభ్యంతరములు గాని, ఉన్న యెడల వారు ఈ ప్రకటన తేదీ నుండి 7రోజుల లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములుగాని రాని యెడల, మా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆ దరిమిలావచ్చు ఎట్టి అభ్యంతరములు గానీ, క్లయిములుగానీ, నా క్లయింట్లును గాని, షెడ్యూలు ఆస్తిని గాని బైండు చేయజాలవని, మా క్లయింటు షెడ్యూలు ఆస్తి పై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ, ఇందుమూలముగా తెలియచేయటమైనది.

షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, గుణదల సబ్‌రిజిష్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ కస్తూరిబాయి పేటలో గల ఆస్తికి ఆర్.యస్.నెం. 797/6, డోరు నెం.34-4-26ర్లు దాఖలా చ.గ.112.0లు స్థలము అందలి ఆర్.సి.సి.బిల్డింగునకు హద్దులు. **తూర్పు :** ప్లాటు నెం.97,96 **దక్షిణం:** ప్లాటు నెం. 94 **పడమర:** మున్సిపల్‌రోడ్డు **ఉత్తరం :** ప్లాటు నెం.99

ఆర్.కృష్ణ, అడ్వకేట్
డోర్ నెం.30-22-69, ఏలూరు రోడ్డు,
విజయవాడ-520002.
ఫోన్ నెం: 9885942416.